


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

సోమవారం,21 ఏప్రిల్ 2025

8

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా


# సి.ఎం.చంద్రబాబు 75 ఏళ్ల నవ యువకుడు





## - ఘనంగా బర్త్‌డే వేడుకలు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో అధినేత జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు,ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు హాజరయ్యారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పుట్టినరోజుని పురస్కరించుకొని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంప్‌ను కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్,కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం,మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా ప్రారంభించి అనంతరం భారీ కేక్‌ను కట్‌చేసి మహిళలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ75వసంతాలు పూర్తి చేసుకున్న మా ప్రియతమ నేత చంద్రబాబుకి హార్థిక జన్మదిన శుభాకాంక్షలు అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. గత పాలకుల విధ్వంస పాలనతో అనాథగా మారిన రాష్ట్రాన్ని, కూటమి ప్రభుత్వంలో తిరిగి గాడిలో పెట్టిన చంద్రబాబు పాలనను యావత్‌దేశంచూస్తోందన్నారు. భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు అందించి, భవిష్యత్తులో ఈరాష్ట్రాన్నిఅభివృద్ధిపథంలో నడిపే విధంగా శక్తినివ్వాలని కోరారు. ప్రజలకు సంక్షేమ – అభివృద్ధి ఫలాలు సమపాళ్లలో అందించేందుకు చంద్రబాబు నిరంతరంకృషి చేస్తున్నారని, సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేయడంతో నిరుద్యోగాన్ని పారద్రోలే విధంగా పరిశ్రమలు రాష్ట్రానికి పరిగెత్తుకొస్తున్నాయన్నారు. ప్రజల వద్దకు పాలన అనే నినాదంతో మాకూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో అరుదైన వ్యక్తిత్వంతో చంద్రబాబు చరిత్రలో మిగిలిపోతారని చెప్పడానికి గర్వంగా ఉందని, అటువంటి విజనరీ లీడర్ నాయకత్వంలో నియోజకవర్గానికి సేవలు అందించడం చాలా సంతోషకర మన్నారు. చంద్రబాబు మార్గనిర్దేశకత్వంలో నియోజక వర్గాన్ని ముందుకు తీసుకెళ్తామని ఆకాంక్షిస్తున్నానన్నారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించే శక్తిని,సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని

- తరువాయి 2లో..

# అలుపెరుగని శ్రామికుడు "సీఎం చంద్రబాబు"

- ప్రజలకు సేవ చేసేందుకే అధికారమని నమ్మిన నేత "చంద్రబాబు"
- చంద్రబాబు ఋణం తీర్చుకునేందుకు సేవా కార్యక్రమాలు
- కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే"పిల్లి "



**కాకినాడ రూరల్,మేజర్‌న్యూస్ :** అధికారం ప్రజలకు సేవ చేసేందుకేనని నమ్మిననేత ముఖ్యమంత్రి చంద్రబాబు అని,ఆయన ఋణంతీర్చుకునేందుకే దేశమంతట కార్యకర్తలు,అభిమానులుసేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవం సందర్భంగా వలసపాకల గ్రామంలోని తమ స్వగృహం వద్ద కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి" దంపతులు నియోజకవర్గం నలుమూలల నుండి విచ్చేసిన కార్యకర్తల మధ్య కేకు కట్‌చేసి పంచిపెట్టారు. అనంతరం వాకలపూడిలోని రెడ్ క్రాస్ హెూమ్‌ఫర్ సీనియర్ సిటిజన్ భవనంలో వృద్ధులకు పండ్లు,బ్రెడ్,జ్యూస్ అందించారు. తదుపరి తిమ్మాపురంలోని గ్రీన్ ఫీల్డ్ లోని అంధ విద్యార్థులు మధ్య కేకు కటింగ్ నిర్వహించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు పుట్టినరోజుశుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అంధ విద్యార్థులకు పండ్లు, బ్రెడ్, జ్యూస్ అందించి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి

- తరువాయి 2లో..

## వార్డెన్ కృష్ణాభాయి

# సస్పెన్షన్

### - విచారణ తర్వాత మరికొందరుపై చర్యలు



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** హాస్టల్ నుండి సరుకులు అక్రమ తరలింపు వ్యవహారంలో వార్డెన్ కృష్ణాభాయిపై చర్యలు తీసుకోవడం జరిగింది. వార్డెన్ కత్తుల కృష్ణా భాయిని సస్పెండ్‌చేసినట్టు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం తెలిపారు. శనివారం అర్ధరాత్రి హాస్టల్‌నుండి బియ్యం ఇతర నిత్యావసర సరుకులు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నారు. దీనిపై పూర్తిగా విచారణ చేసిన తర్వాత మిగతా ఉద్యోగులపై చర్యలు చేపడతామన్నారు.

# గిరిజన పిల్లల ఆహారాన్ని దోచుకుంటున్నారు!

### - హాస్టల్ నుండి తరలిస్తున్న సరుకులు పట్టివేత పోలీసులకు పట్టించిన టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి









**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల హాస్టల్‌లో విద్యార్థినిలకు వండి పెట్టాల్సిన నిత్యావసర సరుకులు అక్కడి వార్డెన్ పక్కదారి పట్టిస్తున్నారు. గిరిజన విద్యార్థుల ఆహారాన్ని పందికొక్కులా తింటున్న వార్డెన్‌పై అరకు పార్లమెంట్ టి.ఎన్.ఎస్.ఎఫ్. కార్యదర్శి దూడ ప్రణీత్ రెడ్ హ్యాండెడ్‌గా పోలీసులకు, మీడియాకు పట్టించారు. సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలోనిగిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల హాస్టల్ లో వార్డెన్‌గా పనిచేస్తున్న కత్తుల కృష్ణాభాయ్ ఈ హాస్టల్లో వార్డెన్‌గా జాయిన్ అయ్యినప్పటి నుంచి పిల్లలకు సరైనా ఆహారం పెట్టకుండా వారికి వచ్చిన బియ్యం, పప్పులు, గోధుమలు, సెనగలు, మంచి నూనె మొదలైన సరుకులువారానికి ఒక్కసారైనాబయటివ్యక్తులకు అమ్ముతున్నట్టు చాలా మంది తమ దృష్టికి తీసుకుని వచ్చారని తెలిపారు. ఈనేపథ్యంలో వార్డెన్ మీద నిఘా ఉంచడంతో అది నిజమే అని పిల్లలకు పెట్టవలసిన ఆహారం పెట్టకుండా బయట వ్యాపారస్తులకు అమ్ముతున్నట్టు రుజువైంది. అయితే ఇందులో చాలామంది ఇన్వాల్వ్ అయ్యి ఉన్నారని తెలిసి,ఎవరికి సమాచారం ఇవ్వకుండా తగిన సమయం కోసం ఎదురు చూస్తూ ఉండగా వార్డెన్‌రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. శనివారం అర్ధరాత్రి వచ్చిన పక్క సమాచారంతో అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లి వార్డెన్ అర్ధరాత్రి 12:30 –1:00 గంటల

- తరువాయి 2లో..

# ఒత్తిడి లేని విద్యతో ఉన్నత లక్ష్యాలు





**– డాక్టర్ దళే మంజీర**

**– ఘనంగా 'శ్రీ అగస్త్య' గ్రాడ్యుయేషన్ డే వేడుకలు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యనభ్యసించినపుడే ఎటువంటి ఒత్తిడి లేకుండా అనుకున్న లక్ష్యాలకు చేరువ అవుతారని ఎంపిఎస్ హాస్పిటల్ డైరెక్టర్ & ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ దళే మంజీర పేర్కొన్నారు. స్థానిక శాంతినగర్లోని శ్రీ అగస్త్య పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దళే మంజీర మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలను చిన్నతనం నుండే మనసులో నింపుకోవడం ద్వారా, వాటి లక్ష్య సాధనకు నిరంతరం పరిశ్రమించడం ద్వారా భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా విద్యార్థులు ముందుకు సాగేందుకు అవకాశం ఉంటుందన్నారు. శ్రీ అగస్త్య విద్యాసంస్థల డైరెక్టర్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు (డిఎన్ఆర్) మాట్లాడుతూ జిల్లాలో తమ విద్యాసంస్థల ద్వారా అత్యుత్తమ అధ్యాపక బృందంతో కాన్సెప్ట్ ఓరియంటేషన్ (సిఓ) విధానంలో బోధన చేస్తున్నామని తెలిపారు. ఈ సిఓ విధానం వలన విద్యార్థులు ఐఐటి, నీట్ వంటి పోటీ పరీక్షలను ఎదుర్కొనేందుకు వీలవుతుందన్నారు. దీనికి అవసరమైన ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని వివరించారు.

అనంతరం జరిగిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలలో భాగంగా 5వ తరగతి పూర్తి చేసిన 28 మంది విద్యార్థులకు అతిథులు పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ పద్మజ, లక్ష్మి, శ్రీ అగస్త్య ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ డి.శ్రీపల్లవి, జోనల్ ప్రిన్సిపాల్ సురేష్, అధ్యాపకులు సుబ్రహ్మణ్యం, సాయి చరణ్, కె.శివశంకర్, పి.లోవప్రసాద్, విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు





**ధవళేశ్వరం,మేజర్‌న్యూస్ :** ఈరోజు ఏసుక్రీస్తు పునరుద్ధానపర్వదినం (ఈస్టర్) సందర్భంగా ధవళేశ్వరంలో సమాధులతోట వద్ద జన సైనికుడు విజ్జన శివ ఆధ్వర్యంలో బ్రెడ్,పాలు,గ్రేప్ జ్యూస్ వితరణ చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక మరియు సినిమాటో గ్రఫీ మంత్రి వర్యులు శ్రీ కందుల దుర్గేష్ గారు క్రైస్తవ సోదర సోదరీ మణులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు పుల్ల రామారావు, ఎల్ల మహేష్,బండి రత్న కుమార్, కొండమూరి వెంకటేష్, లచ్చిరెడ్డి, వినోద్, బాలాజీ, విజయ్, శివ, నాయుడు మొదలయన నాయకులు, కార్యకర్తలు పలుగున్నారు..

## మాజీ ఎమ్మెల్యే శేషారావు ఆధ్వర్యంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**– కార్యకర్తల కేరింతల మధ్య 75 కిలోల కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే శేషారావు**

**– తెదేపా కార్యకర్తల రక్తదాన శిబిరం ప్రారంభించిన శేషారావు**

**– పేదలకు, వృద్ధులకు వస్త్రాలు, పండ్లు పంపిణీ**




**పెరవలి,మేజర్‌న్యూస్ :** నవ్యాంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండల కేంద్రమైన పెరవలిలో నిడదవోలు నరసాపురం రహదారి ప్రక్కన ఉన్న దీపిక ఫంక్షన్ హాల్‌లో ఏప్రిల్ 20వ తేదీ ఆదివారం నిడదవోలు మాజీ శాసనసభ్యులు నిడదవోలు తెదేపా ఇన్చార్జ్ బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నిడదవోలు నియోజకవర్గంలోని మూడు మండలాలకు చెందిన తెదేపా నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు హాజరైన ఈ వేడుకలు లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 వ పుట్టినరోజు సందర్భంగా అభిమానులు తెచ్చిన 75 కిలోల భారీ కేకును కార్యకర్తల కేరింతలు నినాదాలు మధ్య నిడదవోలు మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు కేకును కట్ చేసి జన్మదిన వేడుకలు ప్రారంభించారు.

## సి.ఎం.చంద్రబాబు 75 ఏళ్ల నవ యువకుడు

మొదటిపేజి తరువాయి

ఆదేవుని కోరుకుంటున్నానన్నారు.ఉమ్మడి తెలుగురాష్ట్రాల్లో అభివృద్ధిలో చెరగని ముద్ర ఆయన సొంతం అని, 75ఏళ్ల వయస్సులో కూడా నవయువనాయకుడుగా పరిపాలనలో దూసుకు వెళ్తున్న నాయకులు చంద్రబాబు అని ప్రశంసించారు.మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు,పార్లమెంట్‌ప్రధాన కార్యదర్శి పెంకేశ్రీనివాస్ బాబా మాట్లాడుతూ నిత్యకృషీవలుడు,అలుపెరగని పోరాటయోధుడు, ప్రజల మనిషి, అభివృద్ధి ప్రదాత,సంక్షోభాన్ని సంక్షేమంగా మార్చే మేధావి,సంపదసృష్టికర్త,తెలుగుప్రజలనమ్మకంఅని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వాహకులు డాక్టర్ కొండమూరి సత్యనారాయణవారి డాక్టర్ల బృందం,టౌన్‌పార్టీ అధ్యక్షులుమల్లిపూడి వీరు,సుంకరతిరుమల కుమార్,రాష్ట్ర కార్యదర్శి, వాసిరెడ్డి ఏసుదాసు, కళాసత్తిబాబు, కొల్లాబత్తుల అప్పారావు, వమ్మి బాలాజీ, తుమ్మల సునీత రమేష్, ఎం.ఏ.తాజుద్దీన్, బచ్చు శేఖర్, గదుల సాయిబాబా,ఎం.డి.ఖాన్ తదితరసీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అలుపెరుగని శ్రామికుడు "సీఎం చంద్రబాబు"

మొదటిపేజి తరువాయి

మాట్లాడుతూ...చంద్రబాబు ఒక వ్యక్తి కాదు.. ఒకవ్యవస్థ అని.. ఆయనవిజయాలకు పొంగిపోలేదని..అపజయాలకు కుంగిపోలేదని.. సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో నడిపిస్తున్ననేత చంద్రబాబు అని, ఎన్టీఆర్‌స్థాపించినపార్టీని,కార్యకర్తలను, నాయకులను కంటికి రెప్పలా కాపాడుతున్న నేత చంద్రబాబు అని కొనియాడారు. చంద్రబాబు పెట్టిన విజన్ 2020ఇవాళవాస్తవరూపంలోకి వచ్చిందని.. చంద్రబాబు విజన్ 2047కూడాఅలానే వాస్తవరూపంలోకి వస్తుంద న్నారు.రాష్ట్రాభివృద్ధి కోసం కార్యకర్తలు, నాయకులు, చంద్రబాబు అడుగుజాడల్లో నడవాలన్నారు. గతంలో బుడమేరు వరద, కోనసీమ తుఫాన్, వైజాగ్‌లో హుద్ హుద్ తుఫాన్ తదితర భయంకర విపత్తులు వచ్చినప్పుడు చంద్రబాబు చూపించిన తెగువ అద్వితీయమని కొనియాడారు. దేశ ప్రధాని మోదీ సైతం కీర్తించిన మేధావి ముఖ్యమంత్రి చంద్రబాబు అని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం రాత్రి పగలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రికి సంపూర్ణ ఆయుష్షును, ఆనందాన్ని ఇవ్వాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు. 'ప్రజలే చంద్రబాబుబలం..ప్రజలకోసమే ఆయన జీవితం.. నవనిర్మాణ దీక్ష దక్షుడు...అమరావతి రూపశిల్పి చంద్రబాబు' అని కొనియాడారు. రాష్ట్రంలో పూర్తిగా పేదరిక నిర్మూలన చేయాలని చంద్రబాబు పెట్టుకున్న సంకల్పం నెరవేరాలని కోరుకుంటున్నానని అన్నారు. తామిచ్చిన పిలుపు మేరకు నియోజకవర్గంలో పలు గ్రామాల్లో టిడిపి శ్రేణులు చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు.ఈ కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం ఆధ్వర్యంలో రమణయ్య పేట అన్న క్యాంటీన్ వద్ద ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమం, ఆశ్రమ శ్రవణ వృద్ధాశ్రమంలో పండ్లు బ్రెడ్ ల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన పిల్లల ఆహారాన్ని దోచుకుంటున్నారు!

మొదటిపేజి తరువాయి

మధ్యలో 10 బియ్యం బస్తాలు ఒక్కొకటి 50 కిలోలు, 3 గోధుమ పిండి ప్యాకెట్ల బస్తాలు, రెండు కందిపప్పు బస్తాలు, ఒక సెనగల బస్తా ఆటోలో తరలిస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవటం జరిగింది. దీనికి సంబంధించి అధికారులకు తగిన ఆధారాలు ఇచ్చి ఇలాంటి వారపై చర్యలు తీసుకోవలసిందిగా కోరడం జరిగిందని అరకు పార్లమెంట్ టి ఎన్ ఎస్ ఎఫ్ కార్యదర్శి దూడ ప్రణీత్ తెలిపారు. ఈవిషయంపై స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు హాస్టల్ వద్ద కు వెళ్లి, ఆటోతో సహా సరుకు స్వాదీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**వార్డెన్‌పై కఠిన చర్యలకు డిమాండ్ :** రంపచోడవరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల హాస్టల్ లో విద్యార్థినిలకు పెట్టాల్సిన నిత్యవసర సరుకులు పక్కదారి పట్టిస్తున్న వార్డెన్ ను సస్పెండ్ చేయాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థులకు పెట్టాల్సిన నిత్యావసర సరుకులు అమ్ముతూ పట్టుబడిన వార్డెన్, సరుకులు కొనుగోలు చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. ఉన్నతాధికారులు ప్రమేయంతోనే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని, ఈ సంఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని సీపీఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. రంపచోడవరం ఆశ్రమ బాలికల హాస్టల్ లో విద్యార్థినిలకు పెట్టాల్సిన నిత్యావసర సరుకులు పక్కదారి పట్టిస్తున్న వార్డెన్ ను వెంటనే సస్పెండ్ చేయాలని, విద్యార్థులకు పెట్టాల్సిన నిత్యావసర సరుకులను అమ్ముతూ పట్టుబడిన వార్డెన్, కొనుగోలు చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని,సంబంధిత అధికారులు ప్రమేయంతోనే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని, ఈ సంఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని సీపీఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కన్వీనర్ మట్ల వాణిశ్రీ డిమాండ్ చేశారు. పిల్లలకు పెట్టాల్సిన మెనూ సక్రమంగా అమలు చేయకుండా ఆశ్రమ పాఠశాలల్లో అర్ధరాత్రి సమయంలో బియ్యం, కందిపప్పు, గోధుమపిండి ఇతర వస్తువులు ఆటోలో ప్రవేట్ వ్యక్తులకు అమ్మడం అంటే గిరిజన విద్యార్థుల కడుపు కొట్టడం అవుతుందని ఆమె అన్నారు.

ఇక్కడే కాకుండా రంపచోడవరం హెడ్ క్వార్టర్‌లో ఉన్న అనేక స్కూల్స్‌లో ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని, వీటన్నిటికీ కారణం ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం కారణమని అన్నారు. అంతే కాకుండా కొంతమంది అధికారులు సహకారంతోనే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. త్వరలోనే ఎవరెవరు పాత్ర ఉందో తేలుతుందన్నారు. గత రెండు మూడు రోజుల నుండి అర్ధరాత్రి కొంతమంది వ్యక్తులు స్కూల్లో ప్రవేశించి బియ్యం, కందిపప్పు, తదితర వస్తువులు బయటకు తరలించడం కోసం ప్రయత్నాలు జరిగాయని, దానికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని, వాటి మీద పోలీసు అధికారులు విచారణ జరిపించాలని ఆమె డిమాండ్ చేశారు.

# రామచంద్రపురంలో "చంద్రన్న ఉద్యోగ భవన్ ప్రారంభం"

**- రాష్ట్రంలోనే తొలిసారి,ఉద్యోగాల కల్పన నిరంతర ప్రక్రియ : మంత్రి సుభాష్**

**- తొలిరోజే 10 మందికి నియామక పత్రాలు అందజేత**



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** రామచంద్రపురం నియోజవర్గంలో నిరుద్యోగ సమస్యను రూపు మాపేందుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ చంద్రన్న ఉద్యోగ భవన్ కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. స్వర్ణాంధ్రప్రదేశ్ రథసారథి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ చంద్రన్న ఉద్యోగ భవన్ ఏర్పాటు చేయడం విశేషం. సీఎం చంద్రబాబు కలల సాకారం నిరుద్యోగ నిర్మూలన దిశగా ఈ ఉద్యోగ భవన్ ఏర్పాటుకు మంత్రి తొలి అడుగులు వేశారు. మాట ఇచ్చిన వెంటనే ఈ నూతన కార్యక్రమానికి కార్యరూపం తీసుకొచ్చి రాష్ట్రంలో తొలిసారిగా శ్రీకారం చుట్టడం పట్ల నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తొలుత రామచంద్రపురంలోని తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయంను అట్టహాసంగా ప్రారంభించి అనంతరం ఈ "చంద్రన్న ఉద్యోగ భవన్" ఛాంబర్‌ను ఏర్పాటు చేశారు. తదనంతరం 10 మంది నిరుద్యోగులకు తక్షణం ఉద్యోగ అవకాశం కల్పించారు. సుమారు 35 కంపెనీలకు చెందిన హెచ్‌ఆర్ లు ఈ ఉద్యోగ భవన్ ప్రారంభ కార్యక్రమంలో మంత్రి సుభాష్‌తో కలిసి పాల్గొన్నారు. తమ కంపెనీల్లో పదవ తరగతి నుంచి పీజీ వరకు చదువుకున్న నిరుద్యోగులకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగాలు కల్పించే వివరాలను వెల్లడించారు. "చంద్రన్న ఉద్యోగ భవన్" ఏర్పాటుతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని నిరుద్యోగులకు మేలు జరుగుతుందని మంత్రి సుభాష్ ఆశాభావం వ్యక్తం చేశారు. తొలిరోజే 35 కంపెనీ హెచ్ ఆర్ ప్రతినిధులు పాల్గొని 10 మందికి తక్షణ ఉపాధి అవకాశాలు కల్పించడం శుభ పరిణామం అన్నారు. నిరుద్యోగులు నేరుగా తమ పూర్తి వివరాలతో ఉద్యోగ భవన్ కు వచ్చి ఉపాధి అవకాశం పొందవచ్చునన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగ నియామకాలు లేక నిరుద్యోగులు ఇబ్బందులు పడ్డారని, కూటమి ప్రభుత్వ హయాంలో అపరిస్థితి ఉండదన్నారు మంత్రి సుభాష్. భారత్ హెచ్‌ఆర్ సాహితి ప్రెసిడెంట్ మన్మోహన్ మాట్లాడుతూ రోజుకు 50 ఉద్యోగాల చొప్పున నెలకు 1500 ఉద్యోగాలు కల్పించడమే తమ కర్తవ్యం, ఉద్యోగార్థులకు నైపుణ్యత ఉంటే మరి నువ్వు ఉద్యోగాల కల్పన సాధ్యమవుతుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజున మెగా ఉచిత మెడికల్ క్యాంపు, చంద్రన్న ఉద్యోగ భవన్ ఏర్పాటు, తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయం ఏర్పాటు శుభ పరిణామం అన్నారు. మంత్రి సుభాష్ ఉన్నత ఆశయంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజలు, నిరుద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం గారు, భారత్ హెచ్‌ఆర్ సాహితి ప్రెసిడెంట్ మన్మోహన్, జనసేన ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. తొలుత తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయంను, ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లతో కలిసి ప్రారంభించి, తెలుగుదేశం పార్టీ జెండాను మంత్రి సుభాష్ ఆవిష్కరించారు.

# భక్తులతో పోటెత్తిన వెంకన్న ఆలయం

**- స్వామి సన్నిధిలో నటి శ్రీదేవి**

**- స్వామివారికి 500 స్టీల్ ప్లేట్లు అందించిన దాత**





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయం ఆదివారం వేలాదిమంది భక్తులతో పోటెత్తింది. స్వామివారిని కోర్టు సినిమా నటి శ్రీదేవి, వారి కుటుంబ సభ్యులు తమ ఏడు వారములు పూర్తి చేసుకుని అష్టోత్తర నామార్చన పూజలో పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. నిడమానూరుకు చెందిన గొంది వెంకట శ్రీనివాసరావు, శకుంతల దంపతులు 500 స్టీల్ ప్లేట్స్‌ను స్వామివారి నిత్య అన్నప్రసాద కార్యక్రమానికి విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## జగన్మోహిని కేశవస్వామి అన్నదాన ట్రస్టుకు విరాళాలు




ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామి అన్నదాన ట్రస్ట్‌కు ఆదివారం హైదరాబాద్‌కు చెందిన పాగోలు లీలా ఫణికుమార్, అశ్వని దంపతులు రూ.10,116లు; విశాఖపట్నం కు చెందిన ఇందుకూరి రామకృష్ణంరాజు, సరిపల్లి సూర్యవర్మ లు రూ.10,232లు విరాళంగా అందించారు. దాతలకు ఆలయ అర్చక బృందం ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామివారి శేషవస్త్రంతో సత్కరించారు. ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి దాతలకు స్వామివారి చిత్రపటం అందించారు.

# ఉద్రిక్తతలు చోటు చేసుకోకుండా చర్యలు

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** పిఠాపురం మండలం మల్లం గ్రామంలో ఇటీవల జరిగినసంఘటనకు సంబంధించి, ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలో ఉందనీ, శాంతి కమిటీ ఏర్పాటు చేసి, అన్ని వర్గాల మధ్య సౌహార్ద్రాన్ని నెలకొల్పే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, ఎలాంటి ఉద్రిక్తతలు ఏర్పడకుండా చర్యలు తీసుకున్నట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు.పిఠాపురం మండలం మల్లం గ్రామంలో ఇటీవల జరిగిన సంఘటనకు సంబంధించి, పల్లపు సురేష్ బాబు (38) అనే వ్యక్తి ఈ నెల 16వ తేదీన సాయంత్రం 5:30 గంటల సమయంలో, ఎలిసెట్టి జల్లిబాబు (45) ఇంట్లో మరమ్మతులు చేస్తూ దురదృష్టవశాత్తు మృతి చెందారు.ఈనేపథ్యంలో, గ్రామానికి చెందిన ఎస్‌సి నాయకులు రూ.10లక్షల పరిహారం డిమాండ్ చేయగా, జల్లిబాబు ఆర్థికంగా బలహీనంగా ఉండటంతో, స్థానిక సీఐ సమక్షంలో రూ.2.75 లక్షల పరిహారంపై పరిష్కారం కుదిరిందని, ఈ పరిణామాల నేపథ్యంలో మల్లం గ్రామానికి చెందిన కొన్ని కాపు కుటుంబాలు గతంలో జరిగిన ఇటువంటి ఘటనలనుగుర్తుచేసుకుంటూ,వాదనలు మొదలు పెట్టారు. వీరి అసంతృప్తి కారణంగా, ఎస్‌సి కుటుంబాలపై సామాజిక బహిష్కరణ చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ సంఘటనలపై గ్రామానికి చెందిన కొంతమంది యువ ఎస్‌సి నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది.

సంఘటనపై అవగాహన కలిగి ఉన్న ఆర్డీఓని మరియు వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్‌ను అక్కడికి పంపించడం జరిగింది. వీరిద్దరూ గ్రామంలోనే ఉన్నారు, నేను నిరంతరం పరిస్థితిని పర్యవేక్షించడం జరుగుతుంది అని జిల్లా కలెక్టర్. తెలిపారు. పిఠాపురం మండలం మల్లం గ్రామంలో ఇటీవల జరిగిన సంఘటనకు సంబంధించి, ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలో ఉందనీ, శాంతి కమిటీ ఏర్పాటు చేసి, అన్ని వర్గాల మధ్య సౌహార్ద్రాన్ని నెలకొల్పే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, ఎలాంటి ఉద్రిక్తతలు ఏర్పడకుండా చర్యలు తీసుకున్నట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు.

# అత్యంత వైభవంగా శ్రీ సత్యదేవుని రథోత్సవం



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో ఆదివారం శ్రీ స్వామివారి రథోత్సవ సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. వచ్చిన భక్తులు టికెట్ తీసుకుని స్వామివారి రథ సేవలో పాల్గొన్నారు. భక్తులు గ్రామస్తులు రథంతోపాటు రాజగోపురం చుట్టూ ప్రదక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ రథోత్సవ సేవలో ఆలయ వేద పండితులు, ఆలయ అర్చకులు, అర్చకులు, దేవస్థానం ఈవో వి.సుబ్బారావు, ఏఈఓ కొండలరావు, పిఆర్ఓ దామోర్ల కృష్ణారావు, ఆలయ సూపర్డెంట్లు సుబ్రహ్మణ్యం, సతీష్, పిఆర్ఓ విభాగం తలుపులయ్య, గణపతి, దేవస్థానం అధికారులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా అర్ధరాత్రి 12 గంటలకు సంబరాల నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 పుట్టినరోజు సందర్భంగా జగ్గంపేటలో శనివారం అర్ధరాత్రి 12 గంటలకు జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో 75 కేజీల భార్యకే కట్ చేసి బాణసంచా కాల్పులతో తీన్మార్ డాన్స్ లతో ఎల్ఈడి స్క్రీన్ పై చంద్రబాబు, ఎన్టీఆర్ జీవిత చరిత్రను ప్రేక్షకులకు చూపిస్తూ వేలాది కార్యకర్తలను ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజనరీ నాయకుడు రోజుకు 18 గంటలు పనిచేస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తూ ప్రగతి పథంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నడిపిస్తున్న నాయకుడు చంద్రబాబు అని ఆయన పుట్టినరోజు సందర్భంగా ఉదయం 8 గంటల నుండి 300 నుండి 500 మందితో ఎన్టీఆర్ ట్రస్ట్‌లో ఉన్నఎన్టీఆర్ రక్తనిధికి రక్తదానం నిర్వహిస్తున్నామని, సాయంత్రం నాలుగు గంటలకు పి ఫోర్ లో భాగంగా ఒక కుటుంబాన్ని ఒక బంగారు కుటుంబంగా తీర్చిదిద్దడానికి జగ్గంపేట నుండి ప్రారంభించి వారిని స్థితి మంతులుగా చేయడానికి సంకల్పిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వేలాదిగా పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తికే "సుధ" వన్నె తెచ్చారు



కాకినాడ, మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ రంగంలో ఉంటూ సామాజిక అంశాలతో పాటు విద్యార్థుల అభివృద్ధి విషయంలోనూ ప్రత్యేకత శ్రద్ధ తీసుకోవడంలో కె.నాగ సుధారాణి (సుధ) చూపిన మార్గం నేటి తరం ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా ఉంటుందని ఎమ్మెల్సీ గోపి మూర్తి మాజీ ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు అన్నారు. పరదేశమ్మ పేట మున్సిపల్ కార్పొరేషన్ బాయ్స్ హైస్కూల్ స్కూల్ అసిస్టెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న కె.నాగ సుధారాణి పదవి విరమణ సందర్భంగా స్థానిక దంటు కళాక్షేత్రములోఆదివారం విద్యార్థులు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం సంయుక్తంగా అభినందన సభ నిర్వహించారు. సమావేశానికి కట్ట కృష్ణారావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా టీచర్స్ ఎమ్మెల్సీ గోపి మూర్తి పాల్గొని ప్రసంగిస్తూ ఉపాధ్యాయురాలిగా, గృహిణిగా, మాతృమూర్తిగా,సామాజిక ఆలోచనాపరురాలిగా, యుటిఎఫ్ నాయకురాలిగా,సమాజ సేవకురాలిగా ఇలాఅన్ని రంగాలలోనూ తనదైన ముద్ర వేసుకున్న సుధారాణి జీవితం ఆదర్శప్రాయం అన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు విద్యార్థుల అభ్యున్నతికి కృషిచేయాల్సిందిగా సూచించారు.గత 33 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలోని అనుభవాలు మరియు ప్రస్తుత విద్యా విధానం పట్ల విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక బోధన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.విద్యాశాఖ రూరల్ అధికారి రవి మాట్లాడుతూ నాగసుధారాణి దగ్గర చదువుకున్న విద్యార్థులు నేడు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండడమే కాకఉత్తమ లక్షణాలతోవారి జీవితాలను కొనసాగించడం టీచర్‌నేర్పించిన మంచి విషయాలను నిజజీవితంలోనూ ఆచరించడం అభినందనీయమని అన్నారు.నాగసుధారాణి భర్త శ్రీనివాసరావు పూర్తి సహాయ సహకారాలు అందించడం వల్లే విద్యారంగంలో నూ ఉపాధ్యాయ రంగంలోనూ యుటిఎఫ్ వంటి సంస్థల లోను ప్రత్యేక గుర్తింపు పొందటంగొప్పవిషయంఅని కొనియాడారు.నాగ సుధారాణిని సత్కరించేందుకు శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం ఉమ్మడి గోదావరి జిల్లాలతో పాటుఅనేక జిల్లానుండి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు వచ్చారు. యూటీఎఫ్ ప్రతినిధి రమణ మాట్లాడుతూ సంఘ కార్యక్రమాలలో ఏనాడు అశ్రద్ధ వహించలేదని అనేక ఉద్యమాలలోను ముందుండి నడిపించిన గొప్పవ్యక్తిగా నాగసుధారాణి సేవలను కొనియాడారు. యుటిఎఫ్ సభ్యులు వరహాలరావు, రవి శ్రీనివాస్, జోగా అప్పారావు,ప్రభుతులు ప్రత్యేకంగా సత్కరించారు. కార్యక్రమంలో నగరంలో ఉన్న కార్పొరేషన్ ఉన్నత పాఠశాలల ప్రధానో పాధ్యాయులు జి.వి.ఎస్.ఎన్.మూర్తి,అనురాధ లలిత అలివేలు ,సత్య లక్ష్మి,మూర్తి,సుబ్బలక్ష్మి,ప్రసాద్,పుష్ప, వై.శ్రీనివాస్, మహమ్మద్ రబ్బాని, ఎన్.వి.సుబ్బ లక్ష్మి, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వరరావు, రిటైర్డ్ హెడ్మాస్టర్ కృష్ణశంకర్, ఇందిరా దేవి ప్రభుతులు నాగ సుధారాణిని సత్కరించి జ్ఞాపకాలు అందజేశారు. ఉపాధ్యాయులు బలరామకృష్ణ సందర్భోచిత ప్రసంగం అందరిని ఆకట్టుకుంది. కుటుంబ సభ్యులు అమ్రిన్ రిహాన్, మనోజ్ఞ, స్వరూప, సందీప్ ప్రభుతులు గజమాలతో నాగ సుధారాణి శ్రీనివాసరావు దంపతులను ఘనంగా సత్కరించారు.

సత్కారానంతరం నాగ సుధారాణి మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా తన బాధ్యతలను నిర్వహిస్తూ సమాజానికి సేవ చేయాలన్నదే తన అభిమాని అందుకు తల్లిదండ్రులతో పాటు నాభర్త శ్రీనివాసరావు అందించిన సహకారమే నిదర్శనమని ధన్యవాదాలు తెలుపుకున్నారు. తన కర్తవ్య బాధ్యతలను విజయవంతంగా నిర్వహించడానికి తోటి ఉపాధ్యాయులు సహకారంతోపాటు ఈటీఎఫ్ సంఘ సభ్యులు సహకారమే అందుకు కారణమని కృతజ్ఞతలు తెలుపుకున్నారు. విద్యాశాఖ అధికారులు,పెద్దలు, సహచర ఉపాధ్యాయులు, హితులు, స్నేహితులు, బంధువులు అందరూ అభిమానంతో సత్కరించి అభినందనలు తెలిపినందుకు ధన్యవాదాలు తెలుపుకున్నారు.

# పిఠాపురంలో ఘనంగా సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలను జిల్లా ఉపాధ్యక్షులు అల్లుమల్లు విజయకుమార్ ఆధ్వర్యంలో... పిఠాపురం మండలం భోగాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు.

ఈ సందర్భంగా అల్లుమల్లు విజయకుమార్ మాట్లాడుతూ... చంద్రబాబు ఎంతో విజన్ ఉన్న సీనియర్ నాయకులని, సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేసి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమం లో కర్రెద్ల వీర్రాజు, తోట ప్రసాద్, జనసేన నాయకులు కట్టా నానాజీ, పోతుల బాబ్జి, బ్రహ్మదీప్, శ్రీనివాస్ బుర్తి బాబ్జి నిండుకొండ నూకరాజు, గౌతూ అప్పారావు, పెచ్చేట్టి సుబ్బారావు, సానబోయిన వీర్రాజు, గుర్రం తిరుపతి, సానబోయిన రామకృష్ణ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దాపురం మండలంలో అట్ట హాసంగా సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

**– ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఎమ్మెల్యే రాజప్ప, కౌడా ఛైర్మన్**





**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదినం పురస్కరించుకుని,పెద్దాపురం మండలంలో,అన్నిగ్రామాలలో టిడిపి నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో వైభవంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.దీనిలో భాగంగా మండలంలోని వడ్లమూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ దేవళ్ళ దుర్గా వరలక్ష్మీదేవి, టిడిపి అధ్యక్షులు దేవళ్ళ సతీష్‌ల ఆధ్వర్యంలో సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, కౌడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)లు పాల్గొని కేక్ కట్ చేశారు.ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ పనితనం, ఆలోచన విధానంలో నవయువ కుడిలా ఉంటూ భవిష్యత్ తరాల అవసరాలను, భవిష్యత్‌తరాలకు కావలసిన అభివృద్ధిని ముందుగా అందించే దార్శనికుడు మనరాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని తెలిపారు. కౌడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ సంక్షేమంలోగాని,అభివృద్ధిలో గాని, యువతకు ఉపాధి, ఉద్యోగకల్పనలో గాని, చంద్రబాబుకు ఎలాంటి పోటీ లేదని, ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, మండల టిడిపి అధ్యక్షులు కొత్తెం కోటి, టిడిపి నాయకులు దేవళ్ళ బోస్, మోదుకూరి ఆదినారాయణమూర్తి, చల్లా ఉమమహేశ్వరరావు, పచ్చిపాల సతీష్, చాగంటి గోపాలకృష్ణ, చాగంటి జానకిరామయ్య (బుజ్జి), దూసర్లపూడి యేసుబాబు, జల్దాని సుబ్రహ్మణ్యం (బాబీ), పచ్చిపాల దొరబాబు, పలువురు టిడిపి నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీనిలో భాగంగా చంద్రమాంపల్లి గ్రామంలో సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు టిడిపి మండలాధ్యక్షులు కొత్తెం కోటి ఆధ్వర్యంలో నిర్వహించి, కేక్ కట్ చేశారు.ఈకార్యక్రమంలో రేలంగి బుజ్జి, రేలంగి వెంకట్రావు, కొమ్మిరెడ్డి బుజ్జి, పలువురు టిడిపి నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఫైర్ సేఫ్టీపై ప్రజలకు అవగాహన



**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఆదివారం ఫైర్ ముగింపు వారోత్సవాలు సందర్భంగా ఎడిఎఫ్ఓ ఎన్.శ్రీహరి జగన్నాథ్ ఆధ్వర్యంలో పెద్దాపురం ఫైర్ స్టేషన్ వద్ద పరిసర ప్రాంత ప్రజలతో సమావేశం ఏర్పాటుచేసి, ఫైర్‌సేఫ్టీకి సంబంధించి పాంప్లెట్లు పంపిణీ చేసి, అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదాలు ఎక్కువగా జరిగే వేసవి కాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫైర్ సిబ్బంది సూచించారు. అగ్నిమాపక సిబ్బంది సేవల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది కె.వి.వి.సత్యనారాయణ,పి.ఆర్.ఆర్.ప్రసాద్, ఎన్.రామకృష్ణ దొర, ఎన్.గీతాప్రసాద్, ఎండి.యాకూబ్, వై.వీరబాబు, జి.దుర్గాప్రసాద్, సిహెచ్.నాగేశ్వర్, ఎస్.గణపతి, ఎస్.అప్పన్న, ఎ.శ్రీనివాస్, కె.వి.వి.సత్యనారాయణ, కె.మురళీకృష్ణ, డి.నానాజీ, జి.చిరంజీవి, ఎం.రాజు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## 23న శ్రీ గంగాదేవి అమ్మవారి ఆలయంలో విగ్రహా ప్రతిష్ఠ



**పెద్దాపురంరూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలోని స్థానిక కొత్త పేట-నాగంపేట సెంటర్‌లో వేంచేసియున్న శ్రీశ్రీ గంగాదేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం శ్రీశ్రీ గంగా గణపతి ఆలయం వద్ద నిర్వహించబడునని ఆలయ సేవకులు జాడ అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పలువురు ప్రజా ప్రతినిధులు, పారిశ్రామి కవేత్తలు పాల్గొననున్నారని, వారు తెలిపారు. ఈ విగ్రహా ప్రతిష్ఠ మహోత్సవమును ప్రముఖ పారిశ్రామికవేత్తలు సత్తి వరప్రసాద్ రెడ్డి, విజయలక్ష్మీ దంపతులు, వారి కుటుంబ సభ్యులు సత్తి శివ సునీల్ రెడ్డి, పూజారెడ్డి దంపతులు, తమలంపూడి ప్రేమ్ తేజ్ రెడ్డి, సన్విత్ రెడ్డి దంపతులచే శాస్త్రోక్తంగా నిర్వహించబడునని ఆయన తెలిపారు.

# గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్షకు 237 మంది హాజరు

**– ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యేశ్వరరావు**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి గురుకుల బాలికలు పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 237 మంది విద్యార్థినిలు హాజరైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. స్థానిక గురుకుల పాఠశాలలో నిర్వహించిన ఐదో తరగతి ఎంట్రన్స్ అలానే 6 7 8 9 తరగతులలో మిగిలిన బ్యాక్ లాగ్ సీట్లు నిమిత్తం నిర్వహించిన ప్రవేశ పరీక్షకు309 మందివిద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 72 మంది పరీక్షకు హాజరు కాలేదు అన్నారు. ప్రశాంత వాతావరణంలో 13 మంది ఇన్విజిలేటర్ల పర్యవేక్షణలో పరీక్షలు పగడ్బంధీగా నిర్వహించడం జరిగిందన్నారు.

# సామాజిక వర్గ సాంఘిక బహిష్కరణపై విచారణ

**– పిఠాపురం మండలం మల్లాం గ్రామంలో దళితుల సాంఘిక బహిష్కరణ**

**– గ్రామంలో విచారణ చేపట్టిన ఆర్డీవో మల్లిబాబు**

**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పిఠాపురం మండలం మల్లం గ్రామంలో దళితులను వ్యవసాయ, వ్యవసాయేతర పనులకు పిలవరాదని, హొటల్‌లో టిఫిన్,టీ,పాలు, కిరాణా ఇవ్వరాదని గ్రామంలో కొందరు నిర్ణయించారని దళితులు ఆవేదన వ్యక్తం చేశారు.అగ్రవర్ణాల నివసించే చోట చేపలు విక్రయించడం, కోడి మాంసం అమ్మే వారిని కూడా కోడి మాంసం విక్రయించరాదని ఆంక్షలు విధించారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో స్వాతంత్ర్య వచ్చి 78 సంవత్సరాలయినా తమపై ఇంకా వివక్షత కొనసాగడంపై గ్రామానికి చెందిన పలువురు దళితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో ఈఘటన జరగడంతో చర్చనీయాంశంగా మారింది. దీనికిసంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పిఠాపురం మండలం మల్లం గ్రామంలో వెలిశెట్టి జల్లిబాబు ఇంటికి ఈ నెల 16 న గ్రామానికి చెందిన దళితుడు పల్లపు సురేష్ (37) కరెంటు పనిచేస్తుండగా విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. దీనిపై 17న గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహం వద్దసురేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ దళితులంతా ధర్నా నిర్వహించారు. ఈ నేపథ్యంలో పిఠాపురం సీఐ జి.శ్రీనివాస్ ఇరు వర్గాల సమక్షంలో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించారు. గ్రామంలోని కొందరు పెద్దలు చేసిన నిర్ణయం మేరకు... తమను పనిలోకి పిలవడం లేదని, అలాగే పాలు పోసే వ్యక్తులు, హొటల్స్ నిర్వాహకులు కూడా పాలు టిఫిన్ ఇచ్చేది లేదని చెబుతున్నారని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అగ్రవర్ణాల నివసించే ప్రాంతంలో చేపలు అమ్మకం వగైరా నిలిపివేయాలని హుకుం జారీ చేశారన్నారు.

ఆర్డీవో విచారణ

– సాంఘిక బహిష్కరణ అంశంపై గ్రామానికి చెందిన పలువురు దళితులు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న కాకినాడ ఆర్టీవో ఎస్. మల్లిబాబు, పిఠాపురం సీఐ జి. శ్రీనివాస్, ఎస్ఐ జాన్‌బాషా దళిత కాలనీలో బాధితులను విచారించారు. ఈ సందర్భంగా పలువురు తాము ఎదుర్కొన్న వివక్షతను అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా కాల్దరి భాస్కరరావు మాట్లాడుతూ... గ్రామంలో చేపలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నానని, ఆదివారం గ్రామంలో యధావిధిగా చేపలు ఆమ్మేందుకు ప్రయత్నం చేయగా... గ్రామానికి చెందిన బుర్ర రాంబాబు, మెడిది రాజారావు తన వద్ద ఎవరూ చేపలు కొనవద్దని చెప్పినట్లు వివరించారు. కలగపూడి ఆమోష్ మాట్లాడుతూ... రోజూ మాదిరిగానే ఆదివారం కూడా గ్రామంలోని బుర్రా నాని, బుర్రా మణిలకు చెందిన రెండు హొటళ్లలో టిఫిన్ కోసం వెళ్లగా మీకు విక్రయించమని బదులిచ్చారని అధికారులకు తెలిపారు. ఆలపాటి చంద్రరావు మాట్లాడుతూ... ప్రతిరోజు ఉదయం 5 గంటలకు



ప్రాంతంలో టీ తాగేందుకు గ్రామంలోని మలిరెడ్డి రాంబాబు దుకాణం వద్దకు వెళుతుంటానని, ఆదివారం కూడా అదే మాదిరిగా టీ కొట్టుకు వెళ్ళగా ఈరోజు మీకు టీ ఇవ్వద్దని మా పెద్దలు చెప్పారన్నారు. కాల్దారి శ్రీను మాట్లాడుతూ...చల్లా వెంకటరమణ పాల కేంద్రం వద్దకు పాలు తీసుకునేందుకు వెళ్లగా...ఈరోజు మీకు పాలు ఇవ్వమని తెలిపారన్నారు. దళితులు చెప్పిన వివరాలను ఆర్డీవో నమోదు చేసుకున్నారు. అనంతరం గ్రామంలో సామరస్య వాతావరణం కలిగి ఉండాలని గ్రామస్తులను కోరారు. ఈ సందర్భంగా ఇరు వర్గాలతో ఆయన చర్చలు జరిపారు. దళితుల సాంఘిక బహిష్కరణ చట్టవిరుద్ధమని, ఎవరైనా దళితుల పట్ల వివక్షత చూపితే చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సాంఘిక బహిష్కరణ ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుని శాంతియుత వాతావరణం నెలకొల్పేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఆయన విద్యుత్ షాక్ కు గురై మరణించిన బాధితుని కుటుంబాన్ని పరామర్శించారు.

**– సాంఘిక బహిష్కరణ సరికాదు : కెవిపిఎస్**

పిఠాపురం మండలం మల్లం గ్రామంలో దళితులపై గ్రామానికి చెందిన కొందరు సాంఘిక బహిష్కరణ చేయడం సరికాదని, అటువంటి వారిపై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి. సురేష్ కుమార్, కె.సింహాచలం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దళితుల ఐక్యతను చూసి ఓర్వలేక అగ్రకుల, భూస్వామ్య మనస్తత్వంతో గ్రామంలో పెత్తందారులు దళితులపై ఇటువంటి వివక్షతను చూపుతున్నారన్నారు. అగ్రవర్ణాల నుండి, గ్రామంలో పెత్తందారుల నుండి దళితులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదన్నారు. కాకినాడ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు ఎస్సీ కాలనీలో పర్యటించాలని వారు డిమాండ్ చేసారు. దళితులను సాంఘిక బహిష్కరణకు గురిచేసిన అగ్ర కుల పెత్తందారులపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. కుల వివక్ష పాటించడం, సాంఘిక బహిష్కరణకు గురి చేయడం తీవ్రమైన నేరాలుగా పరిగణించాలన్నారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కుల వ్యవక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు కోరారు.

## క్వీని విక్టోరియాకి ఎమ్మెల్సీ సత్కారం



కాకినాడ, మేజర్ న్యూస్ : సి.వై.ఎఫ్. ఇంటర్నేషనల్ డైరెక్టర్ బి.హెచ్.వి.మూర్తి రాజు కుమార్తె క్వీనీ విక్టోరియా సోషల్ మీడియా ద్వారా క్రైస్తవ పాటలు పాడి అతి తక్కువ సమయంతో పది లక్షల మంది అభిమానుల చేరుకున్న సందర్భంగా ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం చేతులమీదుగా చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, సేఫ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్, ప్రముఖ న్యాయవాది డేవిడ్ శ్యామ్, ఏపీఎస్పీ ఏఓ అనిల్ జాన్సన్, మిరాకిల్ ఇంజనీరింగ్ సి.ఇ.ఓ.డాక్టర్ చిట్టూరి డేవిడ్ రాజు, రాయుడు నాగేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జంగా గగారిన్, అనిల్ జాన్సన్, సంఘ పెద్ద దూది పాల్ శ్రీనివాస్, జనసేన నాయకులు రాయవరపు శ్రీను, వారా వీర వెంకట సత్యనారాయణ, సంఘస్తులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## శబరి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్కే జానీ, పరాంకుశం ప్రేమ్‌నాథ్



**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు మండలంలోని ఆదివారం మోతుగూడెం వద్ద ఏర్పాటు చేసిన శబరి ప్రెస్ క్లబ్ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. శబరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎస్కే జానీ, కార్యదర్శిగా పరాంకుశం ప్రేమ్ నాథ్ లను ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షునిగా సత్య, సహాయ కార్యదర్శిగా టీ.శ్రీనివాసరావును, 5గురు సభ్యులతో స్టీరింగ్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. స్టీరింగ్ కమిటీగా పి.కుమార్, పి.దేవుడు, రామకృష్ణంరాజు, రవీంద్రనాథ్, సతీష్‌లను ఎన్నుకోవడం జరిగింది.

## ఆదివాసీ పాత్రికేయుల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక




**చింతూరు,మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం ఆదివాసి పాత్రికేయుల సమావేశంలో నూతన ఆదివాసి పాత్రికేయులు (ఆదివాసి ప్రెస్ క్లబ్) కమిటీని ఏర్పాటు చెయ్యటం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షులను మరియు ఉపాధ్యక్షులను, మండల ప్రధాన కార్యదర్శి, కోశాధికారి కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

అధ్యక్షులుగా కాక సీతారామ్య, ఉపాధ్యాక్షులుగా ముచ్చిక నాగార్జున, ప్రధాన కార్యదర్శి మీడియం రమణమ్మ, కోశాధికారిగా పూనెం శ్రీను, మండల కార్యదర్శి తుర్రం అశోక్, ప్రచార కార్యదర్శి బట్ట ప్రసాద్ మరియు కార్యవర్గ సభ్యులుగా శీలం తమయ్య, భూక్యా బాబురావు, కుంజా అనిల్, జల్లి నరేష్, తుర్రం చంటి, కొవ్వసి వీరేంద్ర, తుర్రం శేఖర్‌లతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# రైతులకు కిసాన్ డ్రోన్లు





**– జిల్లా వ్యవసాయ అధికారి విజయకుమార్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** వ్యవసాయ శాఖ ద్వారా కిసాన్ డ్రోన్‌లు 80 శాతం రాయితీపై రైతు గ్రూపులకు ఇవ్వడం జరుగుతుందని కాకినాడ జిల్లా వ్యవసాయాధికారి ఎన్.విజయ కుమార్ తెలిపారు. ఈ పథకం గూర్చి గ్రూపు సభ్యులకు అవగాహన కల్పించుటకుగాను, 42 గ్రూప్‌ల కన్వీనర్లు, కొ–కన్వీనర్లకు, డ్రోన్ పైలెట్లకు ఒక రోజు అవగాహనా సదస్సును జిల్లా వ్యవసాయాధికారి ఎన్.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కాకినాడలో నిర్వహించినారు. ఇందులో భాగంగా, రైతులు గ్రూపుల ఏర్పాటు, బ్యాంకు ఖాతా ఓపినింగ్ మరియు, రాయితీలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కాకినాడ జిల్లాకు 42 డ్రోన్లు లక్ష్యంగా ఇచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో అన్ని మండలాలలో 42 గ్రూపులను గుర్తించి, జిల్లా కలక్టర్ వారి ఆమోదం పొందడమైనది ఆయన తెలిపారు. ప్రతీ గ్రూపునకు ఒక డ్రోన్ పైలట్ ని కూడా గుర్తించి, వ్యవసాయశాఖ ద్వారా ఉచిత శిక్షణ ఇచ్చామన్నారు. ఇప్పటికి జిల్లాలో 25 మందికి శిక్షణ పూర్తిచేసుకున్నారని ఆయన తెలిపారు. కూలీల కొరత తగ్గించి, తక్కువ సమయంలో ఎక్కువ పని చేయుటకు, మరియు, మందు యొక్క సామర్థ్యాన్ని పెంచుటకు డ్రోన్లు ఎంతగానో ఉపయోగపడతాదని తెలియజేసారు. అదేవిధంగా యువతకు జనోపాధి కూడా కల్పిస్తుం దని ఎన్.విజయ్ కుమార్ పేర్కొన్నారు. గ్రూపు ఏర్పాటు పిదప రైతులు 50శాతం వాటాను చెల్లించిన తదుపరి 50 శాతం బ్యాంకు రుణం మంజూరు చేస్తుందని, డ్రోన్ సరఫరా అయిన పిమ్మట తగు పత్రాలు సమర్పించిన యడల, 80 శాతం ప్రభుత్వ రాయితి నేరుగా రైతు గ్రూపు ఖాతాలో జమ అవుతుందని ఆయన తెలిపారు. కావున రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎల్డీఎం ప్రసాద్,యూబీఐ,ఎస్బీఐ,డీసీసీబీబ్యాంకు ప్రతినిధులు, డ్రాగా డ్రోన్, విహంగా డ్రోన్స్, కంపెనీ ప్రతి నిధులు పాల్గొన్నారు.సమావేశం అనంతరం,డ్రోన్ పనితీరు డెమో నిర్వహించబడినది.

# సంక్షోభాల నుంచి ప్రజాసంక్షేమానికి కృషి చేసే దార్శనికుడు





**– ప్రజల బంగారు భవిష్యత్తుకి బాటలు వేసే మార్గదర్శకుడు చంద్రబాబు**
**– పాటి సంపత్ కుమార్, బాచినేని శ్రీకాంత్**

**ఎటపాక, మేజర్ న్యూస్ :** ప్రజల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే మార్గదర్శకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయకుడు అని జిల్లా నాయకులు పాటి సంపత్ కుమార్, ఐటీడీపి నాయకులు బాచినేని శ్రీకాంత్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలం ఎటపాక గ్రామంలో రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి విజయభాస్కర్ ఆదేశాల మేరకు టీడీపీ సీనియర్ నాయకులు పాటి చలపతి ఇంటి వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ముందుగా సరోజినీ వృద్ధాశ్రమంలో 125 మంది వృద్ధులకు అభాగ్యులకు పండ్లు, పాలు, రొట్టె పంపిణీ చేసి వారి దగ్గర ముఖ్యమంత్రికి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. అనంతరం పాటి చలపతి ఇంటి వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకోవడం జరిగింది. అనంతరం జిల్లా నాయకులు పాటి సంపత్, ఐటీడీపీ నాయకులు బాచినేని శ్రీకాంత్ మాట్లాడుతూ భారత రాజకీయ చరిత్రకు వన్నె తెచ్చిన పాలనతో సమసమాజ మానవత్వపు భావనలతో వెనుకడుగు వేయని పోరాటపటిమతో, సాధించేవరకు విరామం ప్రకటించని కార్యదక్షతతో... కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చే మా అధినేత, తెలుగు వెలుగు నారా చంద్రబాబు నాయుడు అని, యువతకు లక్షలాది ఉద్యోగ అవకాశాలు కల్పించిన, ప్రపంచ స్థాయి కంపెనీలు ఏపీకి రప్పించిన డెవలప్మెంట్ బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బానోత్ సక్రు, సరిహద్దు వెంకన్న, చేకూరి సత్యనారాయణ, బద్దులురి తిరుమలేశ్వర రావు, దుద్దుకురు రాము, వార్డ్ మెంబర్ అలవాల వెంకట్రావు, దాడి సూరయ్య, పేరాల వెంకన్న, దనిశెట్టి సత్యనారాయణ, నడిపిటి వెంకన్న, దాడి రామకృష్ణ, తంగేళ్లపల్లి పుల్లయ్య చారి, సిరిపురపు మహాత్మ, రెడ్డిబోయిన సాయిబాబు, సద్దెనపు సత్యనారా యణ, ఇలారాసాల మధుబాబు, బంటు వెంకన్న, సాగరపు నరేష్, మోదం పురపు శేఖర్, హరినాథ్ బాబు, సిర్రా వెంకటేశ్వర్లు, మల్లారపు సత్యనా రాయణ, దాడి శ్రీనివాస్, కొతుర్తి వీరభద్రం, ఎల్లంకి రామకృష్ణ, మద్దిబో యిన రవికుమార్, పరుచూరి నరసింహారావు, నాగేశ్వరరావు, దొడ్డపనేని సత్యనారాయణ, విజ్జగిరి నాగచంద్ర, దాడి ప్రకాష్ రావు, సింగం రెడ్డి వెంక టరెడ్డి, ఐనాల సతీష్, బోరం సతీష్, బంటు అశోక్, బుక్తి అప్పారావు, భూక్తి ఆంజనేయులు, గారపాటి సత్యారావు, గారపాటి సావిత్రి,సగుర్తి ప్రసాద్, సీసం వెంకటే శ్వర్లు, బుగ్గ మోహన్ రావు, పాలడుగు నవీన్, కొర్రపాటి సాయి, పిసోడి బాల్రాజు, గుగులోతు కోటియ, బానోత్ సేటియా,వరపర్ల మహేష్, పాటి నిరేష్ పాల్గొన్నారు.

# ప్రజల ఆశ జ్యోతి, అభివృద్ధి మార్గదర్శకుడు చంద్రబాబు



**– మువ్వా శ్రీనివాస్**

**ఎటపాక, మేజర్ న్యూస్ :** ప్రజల ఆశ జ్యోతి, అభివృద్ధికి మార్గదర్శకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అరకు పార్లమెంట్ అధికారి ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలను ఆదివారం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం ఎటపాక గ్రామంలో అరకు పార్లమెంట్ అధికారి ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా భద్రాచలంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేరిట గోత్రనామాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమంలో క్రియశీల పాత్ర పోషించిన, సంక్షేమాన్ని సమాతూకం చేసుకుంటూ పరిపాలనను పరుగులు పెట్టిస్తున్న నాయకుడు చంద్రబాబు అని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గుడేటిరవికుమార్,ఎటపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు మువ్వ రాంప్రసాద్, పెద్దినేని వెంకటేశ్వర్లు, గోసుల వీర్రాజు, దాడి ప్రవీణ్, అర్జున్, అనుగోజ్ మురళి, ముత్యాలు, దాడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు 75 పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్



**– భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు 406 మంది రక్తదానం**

**జగ్గంపేట, మేజర్‌న్యూస్ :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అంబరాన్నంటిన సంబరాలు అర్ధరాత్రి 12 గంటలకు వేలాదిమంది జన సందోహంతో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఉదయం 8 గంటలకు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు, నవీన్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత చంద్రబాబు అని ఒక వెజినరీతో ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ఆయన ఎంతోమందికి ఆదర్శమని అన్నారు.

75 సంవత్సరాల నవ యువకుడు చంద్రబాబు అని ఏప్రిల్ 20వ తేదీ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజు అని ఈరోజు చంద్రబాబు పుట్టినరోజు ఒక పండగ రోజుగా జగ్గంపేట నియోజ కవర్గంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో పుట్టిన రోజు కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి ఎన్టీఆర్ ట్రస్ట్‌కు 406 మంది రక్తదానం చేసి చంద్రబాబుపై అభిమానాన్ని చాటుకున్నారని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు రక్తదాతలు పాల్గొన్నారు.

## ఏ.ఎం.సీ డైరెక్టర్స్‌గా ధవలేశ్వరం వాసులు నియామకం







**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** ప్రతిష్టాత్మక రాజమహేంద్రవరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌గా ధవలేశ్వరం గ్రామం నుంచి బండి. జ్యోతి (టిడిపి) కొప్పిశెట్టి. మోహన్ గాంధీ (జనసేన) పన్నాల. లక్ష్మి సంతోషి (బిజెపి) వీరు ముగ్గురుడైరెక్టర్స్‌గా ఎన్నికవ్వడంతో ధవలేశ్వరం కూటమి నాయకులు యడ్ల. మహేష్ హర్షం వ్యక్తం చేస్తూ జిల్లామంత్రి అయిన కందుల దుర్గేష్ రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల, బుచ్చయ్య చౌదరి చైర్మన్‌మార్నివాసుకి హృదయపూర్వకకృతజ్ఞతలు తెలియజేసారు.

## ముక్కామల తూము సెంటర్ వద్ద చలివేంద్రం ప్రారంభం



**పెరవలి,మేజర్‌న్యూస్:** తమ గ్రామం మీద ప్రేమతో తూర్పు గోదావరి జిల్లా పెరవలి మండలం ముక్కామల గ్రామానికి చెందిన కొంతమంది యువకులు ఐ లవ్ ముక్కామల అనే పేరుతో ముక్కామల తూమ్ సెంటర్ వద్ద ఏప్రిల్ 20వ తేదీ ఆదివారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రూట్స్ మజ్జిగ పంపిణీ చేశారు. వేసవికాలం అన్ని రోజులు ఈ చలివేంద్రాన్ని నిర్వహిస్తామని నిర్వాహక యువకులు మేజర్ న్యూస్ కు తెలియజేశారు. ఈ విధంగా గ్రామంలోని యువత ముందుకు రావడం,వేసవికాలంలో ప్రయాణికులకు స్థానికులకు దప్పిక తీర్చడం చాలా సంతోషంగా ఉందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేటలో ఉన్న లూథరన్ చర్చి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం వేకు జామనే జగ్గంపేట శివారు ఉన్న క్రైస్తవుల స్మశాన వాటికకు క్రైస్తవ సోదరులు వెళ్లి తమ తమ బంధువుల సమాధులను పూలతో ప్రత్యేకంగా అలంకరించి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. అనంతరం నూతన వస్త్రాలు ధరించి చర్చిలో ప్రార్థనలను ఆలకించారు.

## ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు



**చింతూరు,మేజర్‌న్యూస్:**అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు మండలంలోని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు చింతూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతూరు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్‌కట్ చేసి ప్రాథమిక హాస్పటల్లో పేషెంట్లకు పాలు, బ్రెడ్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జిల్లా చిన్నారెడ్డి,ఉపాధ్యక్షులు పొదిలి రామారావు, ప్రధాన కార్యదర్శిలు వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇంచార్జ్ నరసింహారావు చౌదరి, యూత్ అధ్యక్షులు సురేష్ చౌదరి, యూత్ కార్యదర్శి శీలం తమ్మయ్య, మండల సీనియర్ నాయకులు నూక చారి, శ్రీరామ్ రెడ్డి, శంకర్, మదు, అనిగి చంద్రయ్య, ఆసిప్, తమ్మయ్య, ప్రసంగి, శ్రీనివాస్, యూత్ నాయకులు చిట్టిబాబు, వెంకటేష్, వినోద్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు







**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** అభివృద్ధికి చిరునామా, రేపటి తరాల భవిష్యత్తు కోసం ఉదయించిన వేకువ కిరణం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆకాంక్షించారు. నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి క్యాంపు కార్యాలయంలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు తినిపించారు. మాజీ శాసనసభ్యులు చిన్నం బాబూ రమేష్, ఎమ్మెల్యే శిరీష దేవికి కేకు తినిపించారు. అదేవిధంగా రంపచోడవరం ప్రధాన సెంటర్లు దేవి గుడి, అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రజల కొరకు మజ్జిగ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అలాగే రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న వారందరికీ పళ్ళు, బ్రెడ్లు, రస్కు లను ఎమ్మెల్యే శిరీష దేవి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు చిన్నం బాబూ రమేష్, ప్రధాన కార్యదర్శి, పెంటపాటి అనంత మోహన్, మాజీ మండల అధ్యక్షులు అడబాల బాపిరాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సలాది బాపిరాజు, పండా చెల్లన్న దొర, సింహాచలం, ఎస్.కె చోటు, డి.జనార్దన్, సిద్ధ వెంకన్న, రమణ, ఎమ్ లోవరాజు, సురేష్, డి.వెంకన్న, కుంజం బాపన్న దొర, నాగు, నర్సిరెడ్డి, సత్యవతి, పెంటమ్మ, కొండబాబు, వెంకటలక్ష్మి, టి.వర్మ, జోగి రెడ్డి, సింగోజి రామారావు పాల్గొన్నారు. మారేడుమిల్లిలో :మారేడుమిల్లిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలో రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, సీతంశెట్టి వేంకటేశ్వరరావు పాల్గొని కేకు కట్ చేసారు. మారేడుమిల్లి మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గురుకు శేషుకుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పల్లాల రాజకుమార్ రెడ్డి, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు దంతులూరి శివాజీ రాజు, మండల ఉపాధ్యక్షులు దూడ సువర్ణ కర్ణ కుమార్, మాజీ మండల అధ్యక్షులు బిశెట్టి అప్పాజీ, పుచ్చల గురునాథరెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు కాశిగాని వంశీకృష్ణ, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, సీనియర్ నాయకులు పి.రాము, తుమ్మిడి లక్ష్మీనారాయణ, పవన్ ప్రకాష్, ఆటో యూనియన్ అధ్యక్షులు కోడూరు సత్యనారాయణ, బుడ్డిగ రాజేంద్ర వరప్రసాద్, దూడ సందీప్, సాగర్, వి.వి. చిన్నాల దొర పాల్గొన్నారు.

# పిఠాపురంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

**– పట్టణంలో ర్యాలీ నిర్వహించిన క్రైస్తవులు**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని పిఠాపురంలో ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చల్లో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఆంధ్ర బాపిస్టు సెంటినరీ చర్చ్ ఆధ్వర్యంలో... పిఠాపురం పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ నుండి స్థానిక ఉప్పాడ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు ప్రదర్శించి... మరణాన్ని జయించిన మహారాజు యేసు క్రీస్తుకు జై, పునరుద్ధానుడైన యేసుకు జై, సృష్టికర్త అయిన యేసుకు జై, పునరుద్ధాన పండుగ శుభాకాంక్షలు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు సంఘ కాపరులు మాట్లాడుతూ... క్రీస్తు మృతులలో నుండి లేపబడి ఉన్నాడని, లోకానికి రక్షకుడిగా ఆయన పంపబడి ఉన్నాడని, పాపక్షమాపణ, శాప విమోచన ఏసుక్రీస్తు ద్వారానే సాధ్యమని అన్నారు. యేసే నిత్యము, సత్యము మార్గమని ప్రతి ఒక్కరికి సువార్తను ప్రకటించాల్సిన బాధ్యత క్రైస్తవులుగా మనపై ఉందన్నారు. క్రైస్తవ ప్రార్థన ఆశీర్వాదములు



పిఠాపురం పై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల కాపరులు, సంఘ సభ్యులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

# దార్శనికునికి 75 యేళ్లు

**– పనితనం, ఆలోచనా విధానంలో నవ యువకుడు చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు : ఎమ్మెల్యే సత్యానందరావు**

**– కొత్తపేట నియోజకవర్గంలో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి జన్మదిన వేడుకలు**

**– క్యాంపు కార్యాలయం వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు**

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** భవిష్యత్తు తరాల అవసరాలను,భవిష్యత్తు తరాలకు కావాల్సిన అభివృద్ధిని ముందుగానే అందించే దార్శనికుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75 యేళ్ల పుట్టిన రోజు సందర్భంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శుభాకాంక్షలు తెలియజేశారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన చంద్రబాబు జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే సత్యానందరావు, ఆకుల రామకృష్ణ, కె.వి.సత్యనారాయణ రెడ్డి పాల్గొని కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలు సైతం చంద్రబాబు నాయకత్వాన్ని కొనియాడిన సందర్భాలు ఉన్నాయని చెప్పారు. సంక్షేమంలో గానీ అభివృద్ధి గానీ,యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పనలో గానీ చంద్రబాబుకు ఎలాంటి పోటీ లేదన్నారు. ఉమ్మడి రాష్ట్రాన్ని కానీ, విభజిత ఆంధ్రప్రదేశ్‌ను కానీ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లింది చంద్రబాబు నాయుడు మాత్రమే అని తెలిపారు. ఆయన వయసు 75 సంవత్సరాలు గాని చంద్రబాబు ఆలోచనా విధానంలో, పనితనంలో నవ యువకుడు నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. నియోజకవరగంలోని కొత్తపేట, రావులపాలెం,





ఆలమూరు, ఆత్రేయపురం మండలాల్లో చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు. చంద్రబాబునాయుడు పుట్టిన రోజుని పురస్కరించుకుని రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రక్తదానం చేసిన వారిని అభినందించారు. అలాగే నియోజకవర్గంలోని ప్రముఖ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే రావులపాలెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన దుస్తులు, భోజనం పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రములు సమర్పించిన దాత

**– శ్రీ స్వామివారి కళ్యాణానికి గోటితో వలచిన తలంబ్రాలు సమర్పించిన దాత**



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దివ్య కళ్యాణము 2025 మహోత్సవం సందర్భంగా శ్రీ స్వామివారికి, అమ్మవారికి మరియు ఉపాలయాలకు విజయవాడ వాస్తవ్యులు రావాడ చిరంజీవిరావు దంపతులు సుమారు రూ. 3,50, 000లు విలువ గల పట్టు వస్త్రములు దేవస్థానం ఈవో వీర సుబ్బారావుకు, దేవస్థానం చైర్మన్ ఐ.వి.రోహిత్ కు అందజేశారు. జంగారెడ్డిగూడెం వాస్తవ్యులు వి.రాము శ్రీ స్వామివారి దివ్య కళ్యాణం రోజున వినియోగించుటకుగాను గోటితో వలచిన తలంబ్రాలును దేవస్థానం అధికారులకు అందజేశారు.

# యధావిధిగా గ్రీవెన్స్ కార్యక్రమం

**అమలాపురం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం ఈనెల 21 సోమవారం ఉదయం 10 గంటలనుండి యధావిధిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్లోని గోదావరి భవన్ లో జరుగునని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ సమస్యలను జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గాలు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లాస్థాయితోపాటు డివిజన్, మండలం,మున్సిపల్ స్థాయిలో కూడా గ్రీవెన్స్ కార్యక్రమం జరుగునని కలెక్టర్ పేర్కొన్నారు. డివిజన్ స్థాయి గ్రీవెన్స్ కార్యక్రమం జిల్లాలోని మూడు రెవెన్యూ డివిజనల్ అధికారుల కార్యాలయాలలో జరుగుతాయని డివిజనల్ స్థాయి అధికారులు అందరూ సంబంధిత రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయాలలో పాల్గొంటా రన్నారు. మండల స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం సంబంధిత మండల పరిషత్ కార్యాలయాల్లో నిర్వహి స్తారని.. ఈ కార్యక్రమంలో సంబంధిత మండల తహసిల్దార్లు, మండల అభివృద్ధి అధికారులతో పాటు మండల స్థాయి అధికారులు అందరూ తప్పనిసరిగా గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## ముంపు భూములకు నష్టపరిహారం తక్షణమే ఇవ్వాలి



**కూనవరం, మేజర్ న్యూస్ :** పోలవరం నిర్వాసితులకు కూనవరం వీఆర్పురం చింతూరు గిరిజనులకు భూమికి భూమి తక్షణమే ఇవ్వాలి.సాగు భూమికి సాగు నీటి సదుపాయం ప్రభుత్వం కల్పించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు అన్నారు. కూటూరు, రేగుల పాడు గ్రామంలలో శాఖ సమావేశాలు సీపీఎం నాయకులు నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, కూటమి ప్రభుత్వం మాట్లాడితే పోలవరం ప్రాజెక్టు రాష్టానికి గుండె కాయ అనే మంత్రులు పోలవరం ప్రాజెక్టుకు త్యాగం చేసే ముంపు ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని, 41.5 కాంటూరులో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, ఇండ్ల ప్యాకేజీ ఇస్తాము అని ప్రభుత్వం హడావుడి చేస్తుందని, కాని 41.5 కాంటూరులో మునుగుతున్న భూములకు మాత్రం ప్యాకేజీ ఇవ్వడానికి ఎందుకు వెనుకాడుతున్నారని ప్రశ్నించారు. తక్షణమే కూటమి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు 41.5 కాంటూరులో మునుగుతున్న భూములకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు,జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు, మండల కార్యదర్శి బాబు బొర్రయ్య,శాఖ కార్యదర్శి నూప రాజు, సభ్యులు చిచ్చుడి రాజయ్య, సోడె శ్రీరాములు,పద్దం రాజు శేఖర్, బొగ్గా సుబ్బయ్య, గుండం బాబురావు, బుచ్చమ్మ, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాత, సంపద సృష్టికర్త అలుపెరగని పోరాట యోధుడు





**– జనం మెచ్చిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు**

**– శాసనసభ్యులు వనమాడి కొండబాబు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** అలుపెరగని పోరాట యోధుడు, అభివృద్ధి ప్రదాత, సంపద సృష్టికర్త, సంక్షోభాన్ని సంక్షేమంగా మార్చగల ఏకైక నాయకుడు, జనం మెచ్చిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ వజ్రోత్సవ జన్మదిన వేడుకలు కాకినాడ సిటీ నియోజకవర్గం నందు శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి డివిజన్ నందు చంద్రబాబు జన్మదినసందర్భంగా కేక్‌కట్‌చేసిపలుసేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా కాకినాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కొండబాబు చేతులు మీదుగా కేక్ కట్ చేసి శాసనమండలి మాజీ సభ్యులు చిక్కాల రామచంద్రరావుకు, శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్‌కు అందజేశారు. అనంతరం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు డాక్టర్ కొండమూడి సత్యనారాయణ ఆధ్వర్యంలో మెగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. అనంతరం గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి వద్ద నందమూరి తారక రామారావు బసవతారకం బస్సు సెంటర్ నందు పేదలకు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బలుసు సాంబమూర్తి స్కూల్ నందు పలు రకాల పళ్ళు పంచి, దుమ్ములపేట తారకరామ నగర్ నందు వృద్ధులకు దుప్పట్లు, చీరలు, పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత,విజన్‌కలిగిన నాయకుడు శ్రీనారా చంద్రబాబు నాయుడు అని, ప్రతి క్షణం ప్రజాక్షేమం, ప్రతి ఆలోచన అభివృద్ధి మంత్రంతో దూసుకుపోతున్న విజనరీ లీడర్ చంద్రబాబు అని, 75 ఏళ్ళ వయసులో ఆయన ఉత్సాహం నేటి యువతకు, నేతలకు ఆదర్శప్రాయం, అనుసరణీయనీ, అలుపెరగని పోరాటం ఆయన నైజమని, క్రమశిక్షణ, కఠోర శ్రమ ఆయన తత్వమని అభివృద్ధికి అసలైన బ్రాండ్ అంబాసిడర్ నారా చంద్రబాబు నాయుడు అని, సుధీర్ఘ రాజకీయ చరిత్ర, అసామాన్య పాలనానుభవం కలగలిసిన మహోన్నత వ్యక్తిత్వం చంద్రబాబు నాయుడు సొంతమని కొనియాడారు. శాసనమండలి మాజీ సభ్యులు, సీనియర్ నాయకులు చిక్కాల రామచంద్రరావు,శాసనమండలిసభ్యులు పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల అభివృద్ధే ధ్యేయంగా అలుపెరగని కృషి చేసిన శ్రామికుడు రాజకీయ నాయకులకు నిరంతర స్ఫూర్తి ప్రదాత తెలుగుదేశంపార్టీఅధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, చంద్రబాబు అంటే వ్యక్తి కాదు ఒక శక్తి అని, రాజధాని అమరావతి, ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాలు విజన్‌కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోనే సాధ్యమని స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, డాక్టర్ కొండమూరిసత్యనారాయణ, సుంకర తిరుమల్ కుమార్, పెంకే శ్రీనివాస్ బాబా, ఎంఏ తాజుద్దీన్, బోనేపల్లి శ్రీనివాస్, కొల్లాబత్తుల అప్పారావు,వాసిరెడ్డి ఏసుదాసు, తుమ్మల సునీత రమేష్, ఒమ్మి బాలాజీ, బచ్చు శేఖర్, గదులు సాయిబాబా, ఎస్.కె. రహీమ్, ఎం.డి.ఖాన్, మల్లాడి గంగాధరం, చింతలపూడి రవి, చింతా పేరాజు, మూగు రాజు, గెద్దం పూర్ణ చంద్రశేఖర్, ఎరిపిల్లి రాము, నులుకుర్తి మోహన్, వాసంశెట్టి చిట్టప్ప, బంగారు సత్యనారాయణ, చోడిపిల్లి సతీష్, పొంగా బుజ్జి, పిర్ల లక్ష్మీ ప్రసన్న, రాణి, వీరంరెడ్డి వెంకటలక్ష్మి శ్రీనివాస్, బత్తుల భవాని తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా సీఎం చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు

**– హాస్పిటల్‌లో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ**




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని రాజవొమ్మంగి, జడ్డంగి గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అధినేత సీఎం చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. దార్శనీకుడు, విజనరీ, అపర చాణుక్యుడు, డ్వాక్రా సంఘాలా సృష్టికర్త మనందరి ఆరాధ్యుడు మన స్వర్ణంధ్రా , అమరావతి రాజధాని నిర్మాత అయిన మన ముఖ్యమంత్రి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,ఆంధ్ర మనందరి అభివృద్ధి ఆకాంక్షించే చంద్రబాబు ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ఆదివారం జడ్డంగి లో పార్టీ నాయకులు గణజాల తాతారావ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనముగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. జడ్డంగి మూడురోడ్ల జంక్షన్ వద్ద పుట్టినరోజు జరిపి అందరికీ స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దకు వెళ్లి రోగులకు రొట్టెలు, పండ్లు అలానేమార్కెట్ రోడ్ లో వృద్ధులకు పండ్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా తాతారావ్ మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ ఉత్తమ నాయకత్వం,పాలనలో సమకాలీన దేశనాయకులందరికీ ఆదర్శం,క్రమశిక్షణ, కఠోర శ్రమ, ముందు చూపు, మార్గానిర్దేశం,మానవత్వం, మంచితనం, నిజాయితీకి నిలువెత్తు రూపం అభివృద్ధికి ట్రేడ్ మార్క్ మన ముఖ్యమంత్రి చంద్రబాబని కొనియాడారు. అస్తవ్యస్తంగా తయారైన మన రాష్ట్రాన్ని పదినెలల అధికారంతోనే గాడిన పెట్టిన విజనరీ ఉన్ననాయకుడు చంద్రబాబు అని, అహర్నిశలు శ్రమించి మనందరి కోసం పని చేస్తున్న మన చంద్రన్నకు ఆదేవుడు మరిన్ని శక్తియుక్తులు, ఆయురారోగ్యాలు ఇవ్వాలని ఆ భగవంతుని ప్రార్థించారు.అలానే రాజవొమ్మంగి గాంధీ సెంటర్ లో మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్ది రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు ప్రజలకు, చిన్నారులకు పంచి పెట్టారు. ముందుగా స్థానిక పీహెచ్ సి కి వెళ్లి రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెద్దిరాజుమాట్లాడుతూ విజన్ ఉన్న నాయకుడు , తెలుగు రాష్ట్రాల అభివృద్ధి ప్రదాత బావి తరాల మార్గదర్శకుడు, ప్రభుత్వ పరిపాలనలో డిజిటల్ విప్లవాన్ని తీసుకువచ్చి ప్రజలకు పారదర్శకమైన సేవలను అందిస్తున్నటిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు జరుపుకోవడం మనందరి అదృష్టమని అన్నారు. అలానే మన నియోజకవర్గం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి భాస్కర్ రంపచోడవరంలో ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ అన్నదానం చేయడం జరిగిందన్నారు. అలానే సీఎం జన్మదినం పురస్కరించుకొని తనయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మెగా డి ఎస్ సి కి నోటిఫికేషన్ విడుదల చేయడం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మూర్తి, పెద్ది రెడ్ల సత్యనారాయణ , మరి చర్ల శ్రీను, జట్టు మధు, పెద్ద కాపు, యోహాన్, నూకరాజు, వరదా సత్తిబాబు, వీరబాబు,వాసంశెట్టి గంగాధర్, బారంగి అనుదీప్, చెక్కా పండుబాబు, గణజాల మల్లిఖార్జున, సింగిరెడ్డి శంకర్,పురంశెట్టి సూర్యనారాయణ మూర్తి,రాటా సోమరాజు, వేమగిరి వెంకటేష్,బారంగి రాజేష్, మొల్లా అభిషేక్, కోమర్తి శ్రీనివాస్, కంఠపురెడ్డి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు అన్నదానం- పాల్గొన్న భక్తులు




**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్:** పెద్దాపురం పట్టణంలో వేంచేసి యున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మ వారి దేవస్థానం నందు ఆదివారం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు అన్నప్రసాద వితరణ ఆదివారం దేవస్థాన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా దేవస్థానం ఆధ్వర్యంలో దేవదాయ శాఖ అధికారులు సూచనలతో ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద ఆదివారం మజ్జిగ పంపిణీ నిర్వహించారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ పరిశీలించారు.

## ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న దార్శనికుడు 'సిఎం చంద్రబాబు'




**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** ప్రజల బంగారు భవిష్యత్‌కు బాటలు వేసే మార్గదర్శకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. ఆదివారం పెద్దాపురం కొత్తపేట గుర్రాల సెంటర్ వద్ద టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు ఆధ్వర్యంలో సిఎం చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, కౌడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)లు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షులు రంధి సత్యనారాయణ, టిడిపి నాయకులు తూతిక రాజు, మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ కొరిపూరి రాజు, టిడిపి నాయకులు కొల్లి రాజు, పలువురు కూటమి నాయకులు, టిడిపి నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దీనిలో భాగంగా పెద్దాపురం మండలం జి.రాగంపేట గ్రామంలో జి.రాగంపేట ప్రసాద్ యూత్, భాస్కర కాలనీ పర్యవేక్షణలో గ్రామ టిడిపి అధ్యక్షులు జల్దాని సుబ్రహ్మణ్యం (బాబీ) ఆధ్వర్యంలో సిఎం చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, కౌడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)లు పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం ఉచిత మజ్జిగ పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం ఏప్రియల్ 21న కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్

**– కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రతి సోమవారం ప్రజా సమస్యలు పరిష్కార కోసం నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్రమం ఏప్రియల్ 21వ తేదీ సోమవారం యధావిధిగా కలెక్టరేట్ , డివిజన్, మండల కేంద్రంలో, మునిసిపల్ కార్పొరేషన్ పురపాలక సంఘం పరిధిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో అదే విధంగా డివిజన్, మునిసిపల్, మండల కేంద్రంలో ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు ప్రజల నుంచి పీజీఆర్ఎస్ అర్జీలను స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు , జిల్లా, డివిజన్ మండల, మునిసిపల్ క్షేత్ర స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు.